## 1984 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన రచన

గోడ దూకి భూషయ్యగారి పెరటిలో ప్రవేశించిన నేను, పశువుల కొటం దగ్గర తచ్చాడుతున్న వ్యక్తిని చూసి భయంతో కొయ్యబారిపోయాను. వెనక్కి తిరిగి పారిపోదామనుకున్నాను.

కాని ఆ వ్యక్తి నా రాకని గమనించినట్టు లేకపోవడంతో తేలిగ్గా వూపిరి పీల్చుకుని, నిశ్శబ్దంగా కొబ్బరి చెట్టుచాటుకిచేరి నిల్చున్నాను. చాలా కాలంగా అవకాశం కోసం ఎదురుచూస్తూ నేను ఆ ఇంటి చుట్టూ తిరుగుతున్నాను.

ఈరోజైనా అదృష్టం నన్ను వరిస్తుందో లేదో చూడాలి. కొన్ని అడుగుల దూరంలో నాకంటే ఓపిగ్గా నిల్చున్న ఆ వ్యక్తి వైపు చిరాగ్గా చూశాను. గుడ్డి వెన్నెల వెలుగులో ఆ వ్యక్తి యెవరో నాకు సరిగ్గా ఆనడంలేదు. ముందుకి, మరికాస్త దగ్గరకి వెళ్ళిచూసే ధైర్యం నాకు లేదు. ఆ వేళప్పుడు భూషయ్య గారి పెరట్లో సందడి వుండదు. భూషయ్య భార్య కమలమ్మ రోగిష్టిది సంజెపడగానే యింత తిండి తిని పక్క చేరిపోతుంది. భూషయ్య మాత్రం పనిమీదపోయిన పెద్ద కొడుకు రంగనాథం కోసం యెదురుచూస్తూ వీధి వైపు వరండాలో కూర్చొనుంటాడు. కోడలు సావిత్రి వంట యింట్లో పనిలో వుంటుంది. భూషయ్య చిన్న కొడుకు పారిస్‌లో చదువుకుంటున్నాడు. ఇంకా అతనికి పెళ్ళవలేదు పెరటి వైపు దీపం చాలా కాలంగా వెలగడం లేదు. ఆ యింటి చుట్టూ అస్తమానం తిరుగుతూ వుండే నాకా విషయం బాగా తెలుసు! పెరటివైపు ఆ దీపం గురించి ఆ యింటి వాళ్ళెవరూ అట్టే పట్టించుకోరు. అదీ నా మంచికే అని నేను సంతోషిస్తూ వుంటాను గుడ్డి వెలుగును ప్రసాదిస్తున్న చంద్రుడు మబ్బుల చాటుకి తప్పుకున్నాడు. నాకు కాస్త ధైర్యం వచ్చింది. కొబ్బరి చెట్టు చాటు నుంచి నాలుగడుగులు ముందుకు వేశాను. ఈ సారి నాలాగే గోడ పక్కన నక్కి నిల్చున్న ఆ వ్యక్తి నాకు స్పష్టంగా కనిపిస్తున్నాడు. ఆ మనిషిని గుర్తుపట్టిన నేను నివ్వెరపోయాను. అతను మల్లికార్జునరావు. భూషయ్య పెద్దకొడుకు రంగనాథం స్నేహితుడు. ఆ వేళప్పుడు అతను అక్కడెందుకు నిల్చున్నాడో నాకు అర్థం కాలేదు. చుట్టూ అలముకొని వున్న చీకటి నా ధైర్యాన్ని యెక్కువ చేసింది. ధైర్యంగా మరింత ముందుకు వెళ్ళాను. పరధ్యానంగా నిల్చున్న నేను నిశ్శబ్దంగా. నెమ్మదిగా పెరటి తలుపు తెరుచుకోవటం గమనించలేదు చీకట్లోకి హఠాత్తుగా అడుగు పెట్టిన భూషయ్యని చూసి నేను భయంతో పెద్దగా అరవబోయి తమాయించుకున్నాను. మల్లికార్జునరావు అలా అవాటుగా అడుగు పెట్టిన భూషయ్యని చూసి ముందు కొయ్యబారినట్లై పోయాడు. తర్వాత జాగ్రత్తగా అటు వైపు నున్న గడ్డివామి చాటుకి పోయి నిల్చున్నాడు. భూషయ్య పనివాళ్ళని గురించి యేదో గొణుక్కుంటూ, గడ్డివామినుంచి గడ్డి తీసి పశువులముందువేసి. పెరటిలో దీపం గురించి కూడా తనలో తనే యేదో అనుకుంటూ లోపలికి పోయాడు. భూషయ్యకి చీకట్లో కళ్ళు ఆనవని నాకు బాగా తెలుసు. మల్లికార్జునరావుకి తెలుసో తెలీదోగాని. అతను గడ్డివాము చాటుని వూపిరి కూడా తియ్యడం మరచినట్టు నిలబడిపోవడం నేను గమనించాను. భూషయ్య తలుపు వెయ్యడం మరచిపోతే నేను గుట్టు చప్పుడు కాకుండా యింట్లో దూరిపోదామనుకున్నానుగాని ముసలాడు జాగ్రత్తగా తలుపు మూసి గడియ పెట్టడం గమనించి నిరాశగా మళ్ళీ కొబ్బరిచెట్టు చాటుకి చేరుకున్నాను. నేనా యింట్లో దూరే అవకాశం కోసం ఎదురుచూస్తున్నాను మరి మల్లికార్జునరావు దేనికోసం యెదురు చూస్తున్నాడో నాకు అర్థంకాలేదు. అతను హాయిగా దొరలాగ వీధి గుమ్మం ద్వారా యింట్లోకి వెళ్ళవచ్చును ఆ యింటివాళ్ళు అందజేసే ఆతిథ్యాల్ని దర్జాగా అందుకో వచ్చును. మరి నాలాగ నక్కి నక్కి యెందుకు ఆచీకట్లో నిల్చున్నాడో యేమిటో! రాత్రి గడుస్తున్నకొద్దీ నాకు సహనం చచ్చిపోసాగింది. ఈ రోజు ఏమైనాసరే నేను నాపని పూర్తి చేసుకొనిగాని పోదల్చుకో లేదు. అదికాకుండా ఆ మల్లికార్జునరావు యెందుకు అలా అక్కడ నిల్చున్నాడో తెలుసుకోవాలనే కుతూహలం కూడా నా కాళ్ళకి బంధం వేసింది. భూషయ్య

### పరిచయం



నా కథకి బహుమతి నిచ్చి ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు. నా తొలి కథ "ప్రతీకారం" ఆంధ్రప్రభ వారపత్రికలో (1962) అచ్చయినా. మలి కథ 'పిరికిపిల్ల' ఆంధ్రజ్యోతిలోనే అచ్చయింది కొన్నాళ్ళ పాటు స్తబ్దుగా వుండిపోయిన నేను "వనితా జ్యోతి"లో ప్రచురింపబడిన "అవసరం" అన్న నా కథతో మళ్ళీ వుత్సాహం తెచ్చుకుని కథలు రాయడం మొదలు పెట్టాను. అప్పట్నించీ పాతిక దాకా కథలు వివిధ పత్రికల్లో వచ్చాయి. కొన్ని బెంగుళూరు ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమయ్యాయి. రెండు కథలు కన్నడంలోకి అనువదించారు. రెండుకథలు బహుమతులు పొందాయి. ఇది బహుమతి పొందిన మూడవ కథ!

జననం శ్రీకాకుళం జిల్లాలోని పాత్రుని వలస గ్రామంలో. ఒకప్పటి చలన చిత్ర రచయిత కీ॥శే॥ వెంపటి సదాశివబ్రహ్మం గారు మా నాన్నగారు. మద్రాసులోని ఎతిరాజ్ కాలేజీలో బి. ఎ దాకా చదువుకున్నాను. ప్రస్తుతం బెంగుళూరులోని నేషనల్ యేరోనాటికల్ లేబొరేటరీలో అసిస్టెంట్ (ఫైనాన్స్ అండ్ ఎక్కౌంట్స్)గా పని చేస్తున్నాను. శ్రీవారు విఠల్‌గారు నా తొలి పాఠకులు. ఒక అబ్బాయి, అమ్మాయి సంతానం. ఎప్పుడూ, ప్రతీ విషయంలోనూ వెనుకంజ వేసే నన్ను ప్రోత్సహించి ముందుకు నడిపించే విఠల్‌కి ఈ నా కథ అంకితం.

—జి. ఉషా విఠల్

వెళ్ళిన కాసేపటికి మళ్ళీ పెరటి తలుపుతెరుచుకుంది. ఈసారి కూడా తలుపు చప్పుడు కాకుండా నెమ్మదిగా తెరుచుకుందిగాని నేను అటేచూస్తూ వుండబట్టి కంగారుపడలేదు. ఈ సారి తలుపు తీసుకొని పెరట్లోకి వచ్చిన వ్యక్తి భూషయ్య పెద్ద కోడలు సావిత్రి! ఆ మహాతల్లిని చూస్తే చాలు నా కాళ్ళు చల్లబడిపోతాయి. నాకూ. ఆమెకీ గల వైరం తలుచుకొని భయంతో నాలు గడుగులు వెనక్కి వేశాను. నా భయంనాది గాని. సావిత్రి అసలు నా వునికిని గమనించే స్థితిలో లేదు. పెరటి తలుపు చేరవేస్తూ గడ్డివాము వైపు అడుగులు వేసింది. నేను కొంచెం ఆసక్తిగా మల్లికార్జునరావు యిప్పుడేం చేస్తాడో అనుకుంటూ అటు వైపు చూశాను అతను సావిత్రి రాకను గమనించి మరింతగా చీకటి చాటుకి తప్పుకో లేదు గడ్డి వామి చాటు నుంచి వచ్చి గబగబ సావిత్రి ముందుకి వెళ్లాడు. నేను వెర్రిమొహం వేసుకునిల్చుని చూస్తున్నాను. సావిత్రి. అతను తన దగ్గరికి రాగానే గుసగుసగా—

"ఇంత త్వరగా వచ్చావు! ఎవరైనా చూస్తే ప్రమాదం! ఇంకా యెవరూ పడుకోలేధు." అంది. మల్లికార్జునరావు ఆమె మాటలు వినిపించుకునే స్థితిలో లేడు. ఆమెని దగ్గరకు లాక్కొని మరి మాట్లాడనివ్వకుండా ముద్దుపెట్టుకున్నాడు. తర్వాత నేను చూసిన దృశ్యాలు వర్ణించకపోవడమే మంచిది. సావిత్రి అటువంటి మనిషనినాకు తెలీదు. సావిత్రి కోపం సంగతి నాకు తెలిసినంతగా మరెవరికీ తెలీదేమో! రంగనాధానికి.సావిత్రికి పడదనికూడా నాకు తెలుసు. ఎప్పుడూ కీచులాడుకుంటూ వుంటారు. కాకపోతే సావిత్రి. మల్లికార్జునరావుల స్నేహం సంగతి మాత్రం నాకు యిప్పుడిప్పుడే తెలుస్తోంది. నాకెందుకో వెనక్కి తిరిగి పారిపోవాలనిపించింది కాని నేను వచ్చిన పని కాలేదు. ఈ రోజు ఏమైనా సరే నా పని పూర్తి చేసుకుతీరాలని నిశ్చయించుకున్నాను అసలు నాకు భయం యెక్కువ! ఇలా భయపడుతూ కూర్చుంటే లాభం లేదు. ధైర్యం చేసి యింట్లో గనక చేరిపోతే సద్దుమణిగేదాకా యెక్కడైనా దాక్కుని తర్వాత నా పని పూర్తి చేసుకుని నిదానంగా బయటపడవచ్చు! సావిత్రి వస్తూ వస్తూ పెరటి తలుపు సరిగ్గా వేసినట్టు లేదు. నేను చీకట్లో తక్కుతూ. తారుతూ తలుపు వైపు నడిచాను. నే నింకా అటూ. యిటూ చూస్తూ వుండగానే హఠాత్తుగా పెరటి తలుపు తెరుచుకుంది.

హడిలిపోయి పక్కకి దూకి గోడ చాటున వణికిపోతూ నిల్చున్నాను. వెధవ భయం! నా గుండెల చప్పుడు నాకే స్పష్టంగా వినిపిస్తోంది. ఈ దొంగబ్రతుకు బ్రతికేకంటే చావడం మేలనిపిస్తోంది. మరో రెండు క్షణాల దాకా నేను కుదుటపడలేను. కాస్త

అంటూ గబగబా చీకట్లో కలిసిపోయాడు. సావిత్రి బిత్తరపోయి అలాగే క్షణం సేపు కూర్చుని అస్తవ్యస్తమైన చీరని సరి చేసుకుంటూ లోపలికి నడిచింది. నేను ఆమె వెనకే నీడలా లోపల ప్రవేశించాను నా మనసెందుకో కీడుని శంకించసాగింది.



# నాకూ మనసుంది

జి. ఉషావిఠల్

తేరుకుని తల పక్కకి వంచి. తలుపు తీసుకుని వచ్చిందెవరా? అని చూశాను. రంగనాధం గుమ్మంలోనే నిల్చుని ఒక్క క్షణం పాటు తీక్షణంగాచూసి గిరుక్కున వెనక్కి తిరిగాడు.రంగనాధాన్ని సావిత్రి గమనించ లేదు. మల్లికార్జునరావు గమనించి భయంగా లేచి నిల్చుని "ఇంట్లోకి వెళ్ళు"

ఆ ఇంట్లో ఏదో ఘోరం జరుగుతోందనిపిస్తోంది. ఏమైతే నాకెందుకూ? సావిత్రి పని ముగించుకొని పక్క చేరితే. నేను గప్‌చిప్‌గా వచ్చిన పని ముగించుకోదలచుకున్నాను. సావిత్రి ఇప్పుడప్పుడే నిద్రపోదనిపిస్తోంది రంగనాధం కళ్ళారాచూశాక వూరుకుంటాడనుకోను పెద్ద గొడవ జరగ

# మద్రాసులో ఉగాది ఉత్సవాలు



మద్రాస్‌లో తెలుగువారికై శ్రీ ఓబుల్‌రెడ్డి అధ్యక్షులుగా, తను కన్వీనర్‌గా ఎన్నో విలువైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ టి.వి.కె. శాస్త్రి రక్తాక్షి ఉగాది వేడుకలు కూడా అత్యంత వైభవంగా ఏర్పాటుచేశారు. తెలుగు సంగీత, నాటక, నృత్య, సాహిత్య అకాడమీలు ఏకీకృతమై నిర్వహించిన కార్యక్రమాలు యివి.

విద్వాన్ పళని స్వామి నాదస్వర కచేరి అనంతరం పంచాంగ శ్రవణం జరిగింది. డాక్టర్ పి. నారాయణరెడ్డి అధ్యక్షతన కవితా గోష్ఠి నిర్వహించారు. కళాప్రపూర్ణ శ్రీ బండారు చిట్టిబాబు సారథ్యంలో లలిత సంగీత కచేరి సాగింది.

శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ తరపున శ్రీ పి. వి. రమణయ్య రాజా యిచ్చిన నగదు బహుమతి యువగాయకులు కుమారి శారద, పద్మజ, కళ్యాణి గెలుచుకోగలిగారు. ప్రత్యేక బహుమతి గ్రహీతలు చిరంజీవి నారాయణ, కుమారి సాయిశ్రీ.

లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కోన ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. ప్రవాసంలో వున్నా మన భాషను, సంస్కృతిని కాపాడుకుంటూ చేస్తున్న జాతీయ సమైక్యతా కార్యక్రమాలన్నీ అభినందించదగిన బృహత్కార్యక్రమాలేనని అభివర్ణించి శ్రీ టి. వి. కె. శాస్త్రి కృషిని శ్లాఘించారు.

ఈ ఉగాది పర్వదినం కలకాలం చిరస్మరణీయంగా నిలవగలిగేలా చేసిన ఆనాటి కార్యక్రమాలలో ఎన్నదగిన ముఖ్య కార్యక్రమం వివిధ రంగాలలో విశేషకృషి సలిపి ప్రసిద్ధి కెక్కిన 27 మంది ప్రముఖ తెలుగు పెద్దలను ఘనంగా సత్కరించి మెమెంటోల నందించి గౌరవించడం.

## ఉగాది సత్కారం స్వీకరించిన ప్రముఖులు

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ సి. నత్యనారాయణ, డాక్టర్ ప్రతాప్. సి. రెడ్డి, శ్రీ ఆరుద్ర, డాక్టర్ సి. నారాయణరెడ్డి, శ్రీ బి. నాగిరెడ్డి, శ్రీమతి మాలతీ చందూర్, డాక్టర్ ఎం. బాలమురళీ కృష్ణ, డాక్టర్ చిట్టిబాబు, డాక్టర్ ఎస్ రాజేశ్వరరావు శ్రీమతి పి. సుశీల, శ్రీమతి ఎస్. జానకి, శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ వెంపటి చిన సత్యం, కుమారి శోభానాయుడు, శ్రీ పి. పుల్లయ్య, శ్రీ కె. కామేశ్వరరావు, డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీమతి శారద, శ్రీ పీసపాటి, డాక్టర్ చంద్రశేఖరం శ్రీమతి ములినిరెడ్డి, శ్రీ బాపు.

మెమెంటోలను స్వీకరించడానికి రాలేకపోయినవారిలో ప్రొఫెసర్ ఎన్.జి. రంగా, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ సిహెచ్. రామోజీరావు, ప్రొఫెసర్ యస్.ఆర్. పాకాల ముఖ్యులు. వారి మెమెంటోస్ కార్యకర్తలు విడిగా అందచేస్తామన్నారు.

మెమెంటోలను స్వీకరించిన తదనంతరం, శ్రీ పీసపాటి, ఏ.ఎన్.ఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

"పలువురు మేధావులను యీ రోజున ఒకే వేదికపైకి తీసుకు వచ్చిన యీ అకాడమీ కృషి సామాన్యమైనదికాదు. ఉగాది రోజున యింతమందికి మెమెంటోలు యిచ్చి గౌరవించిన అకాడమీ ఛైర్మన్ శ్రీ ఓబులరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అన్నారు అక్కినేని.


ఏప్రిల్ 1వ తేదీన శ్రీ శంకర్‌దాస్ ఆడిటోరియంలో సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు యీ కార్యక్రమాలు జరిగాయి. అవి సుమారు మూడువేల మంది మద్రాస్‌లోని తెలుగువారికి రక్తాక్షి ఉగాది కార్యక్రమాలు రసమయ ప్రారంభంగా తోచాయి. వీటినింత భారీ ఎత్తున, కళాత్మకంగా ఏర్పాటుచేసిన శ్రీ టి. వి. కె. శాస్త్రిని అందరూ అభినందించారు. కార్యదర్శి వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిశాయి. ●

---

వచ్చు! వాళ్ళు కాస్త సద్దుమణిగేదాకా నేనెక్కడయినా దాక్కోక తప్పదు ఇన్నాళ్ళూ ఇంటిచుట్టూ తిరిగినా, ఇంట్లోకి వచ్చే అవకాశం యెప్పుడూ నాకు దొరకలేదు. దాక్కోడానికి సరైన చోటు కోసం అటూ, యిటూ చూశాను. ఆ మూలగా ధాన్యపు గాదె యింతెత్తున కనిపించింది. మెత్తని అడుగులతో దాని చాటుకి వెళ్ళి దాక్కున్నాను. సావిత్రి నా రాకని అసలు గమనించలేదు. ఒక విధంగా అది నా అదృష్టమనే చెప్పాలి. మల్లికార్జునరావు అర్ధాంతరంగా పారిపోవడం ఆమెని బాగా కలవరపరచి వుండాలి. అందుకే ఆమె పరధ్యానంగా తమ గది గుమ్మంలోకి వెళ్ళి కిటికీలోనించి బైటికి చూస్తూ ఆలోచిస్తూ నిల్చునివున్న రంగనాథాన్ని

"పాలు తెమ్మంటారా?" అని అడిగింది

రంగనాథం చటుక్కున యిటు తిరిగాడు. అతని మొహం శాంతంగా వుంది. నేను ఆశ్చర్యపోయాను మనిషన్న వాడెవడూ అలాంటి దృశ్యంచూశాక అంత శాంతంగా వుండగలడని నేనెప్పుడూ అనుకోలేదు. కాని నాకేదో అనుమానంగా వుంది. రంగనాథం ప్రశాంతత చాటున దాక్కునివున్న మనసుని నేను నమ్మడం లేదు. సావిత్రి భర్త తననీ, తన ప్రియుడిని చూసిన సంగతి తెలీదు. అలికిడైతే మల్లికార్జునరావు



సినీ నటితో విలేకరి ఇంటర్వ్యూ.
"మీ వయసెంతండీ తారామణిగారూ?"
"ఇరవై సంవత్సరాలండీ-
"గత పదేళ్ళుగా మీరిదేమాట చెబుతున్నారు"-
"అవును నాది ఒకటే మాట" అంది గర్వంగా తారామణి
ఏడవాలో నవ్వాలో తెలీక విస్తుబోయాడు విలేకరి.

"హోమ్ వర్క్ చేయలేదేమిట్రా వెధవా?" గద్దించాడు మాస్టారు
"మా నాన్నారు కేంపెళ్ళారండి" జవాబిచ్చాడు.
"సరే పోనీ మరి పుస్తకాలకి అట్ట లేసుకుని రాలేదెందుకు?"
"మా అమ్మేమో నిన్న హరికథ కెళ్ళిందండి" అన్నాడు సోము.

"నేనివాళ ఓ స్పూన్ ఫ్రీగా ఆదా చేశాను" అంది గొప్పగా విమల.
"అయితే నిన్న నే వేసుకున్న పండగ బట్టలు స్టీలు సామాన్లవాడి కిచ్చేశావా?" అంటూ ఖస్సుమన్నాడు రాజు.
"అబ్బే లేదండీ. వంద సోపులు తీసుకుంటే స్పూన్ ఫ్రీగా ఇస్తానన్నాడు. అందుకని రెండొందలు ఇచ్చి వంద సోపులు కొనేశా" అంది గర్వంగా.
తల పట్టుకూర్చుండిపోయాడు ఆవిడ మొగుడు. నెల గడిచేదెలా అని ఆలోచిస్తూ.

—కె రమాప్రభాకర్. పలమనేరు

"మీరు రేడియో మీద ఇన్ని కార్టూన్స్ ఎలా వేయగలుగుతున్నారు?" వీరకేసరిని ప్రశ్నించాడు విలేకరి.
"నేను రేడియో కేంద్రంలో పని చేస్తున్నానండీ. అందుకే అందులో లోటుపాట్లు నాకు తెలుసు." నీరసంగా జవాబిచ్చాడు వీరకేసరి.
"మరి 'లావుపాటి భార్య. అప్పడాల కర్ర' ఈ తరహా కార్టూన్స్ ఐడియా లెలా వస్తాయో చెప్తారా?" ఆసక్తిగా అడిగాడు విలేకరి.
జవాబు చెపితే వాళ్ళావిడ ఎక్కడ వింటుందోనన్న భయంతో వెనక్కి తిరిగి ఇంట్లోకి చూశాడు వీరకేసరి.
"జవాబు చెప్పనక్కర్లేదు లెండి. నాకు తెల్సింది" అంటూ లేచి వెళ్ళిపోయాడు విలే



కరి. వీరకేసరి వెనక్కి తిరిగి నప్పుడు తలపై కన్పించిన బొప్పి చూసి.

—ఓంప్రకాష్ నారాయణ్. మచిలీపట్నం

చూడు నళినీ! ఆ శంకర్‌బాబులా! నాకు పెద్ద పెద్ద బిల్డింగ్‌లు. కార్లు పొలాలు.ఫ్యాక్టరీలు—నౌకర్లు లేకపోవచ్చు-కాని నిన్ను మనఃపూర్తిగా ప్రేమించే మంచి హృదయం ఉంది డార్లింగ్ అన్నాడు ఏకదంతం తన ప్రియురాలితో
ఓహ్! అలాగా! అయితే ఆ శంకర్‌బాబు అడ్రసు చెప్పు అంది గోముగా నళిని.

"ఏమండీ!" మన ఎదురింటి వాళ్ళకి టివి ఫ్రిజ్—కారుఉంది. మనంకూడా అన్నీ కొనుక్కుందామండీ! అంది గయ్యాళి జానకమ్మ తన భర్త ఏకదంతంతో.
వాళ్ళఇంట్లో అందమైనపనిపిల్ల ఉంది! మనకు లేదు అన్నాడు ఏకదంతం తెలివిగా.
అంతే టివి ఫ్రిజ్-కార్ల విషయం మళ్ళీ ఎత్తలేదు జానకమ్మ.

—జి. శంకర్‌బాబు. హైదరాబాద్



భయపడి వెళ్ళిపోయాడనుకుంది.రంగనాథం భార్యవైపు చూసి.
"పని అయిపోయిందా?" అని అడిగి. సావిత్రి తల వూపగానే—
"అయితే పాలు పట్రా" అన్నాడు. సావిత్రి వంటింటి వైపు నడిచింది నేను భయంతో మరింత ముడుచుకుపోయాను. నేను ఆమెకి కనిపించే అవకాశం లేదు. అయినా నా భయం నాది! సావిత్రి వంటింట్లోకి వెళ్ళిన మరుక్షణమే రంగనాథం గదిలోంచి బయటికి వచ్చాడు. అతని మొహంలో ఇప్పుడు ప్రశాంతత లేదు. కొంచెం భయం. తడబాటు. పైశాచికత్వం కొట్టొచ్చినటు కనిపిస్తున్నాయి. నేనెలాంటి దృశ్యాన్ని చూడాల్సివస్తుందోనని వణికిపోతున్నాను. నా ఖర్మకాలి యివాళ యిటు వైపు వచ్చాను. భూషయ్య పాడిపంట పుష్కలంగా వున్నవాడు గదా అని ఆశపడ్డాను. లేకపోతే మరో యిల్లు చూసుకుందును. ఇప్పుడు బయటపడే దారి కనిపించడంలేదు. నేను కదిలితే రంగనాథం కంటబడటం ఖాయం! నేనెందుకలా భయపడుతున్నానో నాకర్థం కావడం లేదు. గది బయటికి వచ్చిన రంగనాథం నాలాగే మెత్తని అడుగులతో వంటింటి వైపు నడిచాడు సావిత్రి పరధ్యానంగా పాలు కాస్తోంది. రంగనాథంచేస్తున్న పని చూసి నా గొంతెండిపోయినట్టయింది. నాలికతో పెదాలు తడుపుకున్నాను రంగనాథం నిశ్శబ్దంగా సావిత్రి వెనక్కివెళ్ళాడు సావిత్రి అలికిడివిని యిటు తిరిగే లోపలేపక్కనున్న కిరసనాయిల్ బాటిల్‌నిఅందుకునిఆమె మీద వంచేశాడు కిరసనాయిల్ పొయ్యిలో పడగానే మంట గుప్పుమని పైకి లేచింది. సావిత్రి వెనక్కి జరగబోయింది. కాని రంగనాథం బలంగా ఆమెని ముందుకి నెట్టి. నేను కళ్ళారా చూస్తూండగా మండుతున్న పుల్లతో ఆమె నైలాన్ చీరకి అంటించి వదిలేశాడు. మరుక్షణంలో బయటికి వచ్చి వంటింటి తలుపు మూసి. గట్టిగా లాగి పట్టుకుని నిలుచున్నాడు. లోపల సావిత్రి హృదయవిదారకంగా అరుస్తోంది.
నేనా దృశ్యం చూసి తట్టుకోలేకపోయాను. కెవ్వున కేకపెట్టబోయేను. నేను మనిషినా అలా అరవడానికి?నా నోటమ్మట మ్యావ్ అన్న అరుపు మాత్రం బయటికి వచ్చింది. పాలు యెలాగూ దొరకవు గనక భయంతో మ్యావ్. మ్యావ్ అని అరుచుకుంటూ అడ్డంగా నిల్చున్న రంగనాధాన్ని కూడా లెఖ్ఖచెయ్యకుండా. గది కిటికీలోనించి బయటికిదూకి చీకట్లో కలిసిపోయాను.